Reg. No. 1118.
విడిపత్రిక ఒక అణా.
# ఆంధ్రపత్రిక
316465
Founder: K. NAGESWARA ROW
VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 16-5-1945 No. 37



# భారతీయ నాయకులతో వేవెల్ సంభాషణలు

## ఇండియాకు తిరిగి రాగానే ప్రారంభం కావచ్చును

### ఫలితములగురించి లండన్‌లో ఆశలు

లండన్, మే 14: వేవెల్ ప్రభువు వచ్చే నెలలో ఇండియాకు తిరిగి పోవచ్చును. ఆయన ఇండియా చేరగానే గాంధీజీ, జిన్నా, నెహ్రూ, రాజగోపాలాచార్యులు భూలాభాయిదేశాయిలతో సంప్రదించి అందరికీ అంగీకారము అయ్యే పథకము ...

జనరల్ ఆచిన్‌లెక్ మిలిటరీ వ్యవహారాలను చర్చించడానికే ఇక్కడ ఉన్నారు. ...

### కాలయాపన పద్ధతి

### భారతీయుల ఆశలు

#### పి. బి. సీల్‌గారి ప్రకటన

లండన్, మే 14: బ్రిటన్‌లో ఉన్న ఇండియన్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు పి. బి. సీల్ రాయిటరు రాజకీయ విలేఖరి ప్రైవేట్ ఇంటర్వ్యూలో చెప్పిన విషయము.

2 వ పేజీ చూడుడు

# "వలసరాజ్యాలు పోతేనే, సుస్థిర ప్రపంచశాంతి"

## కాలిఫోర్నియా శాసనసభలో విజయలక్ష్మి గంభీరోపన్యాసం

### "స్వాతంత్ర్యం, ధర్మనిర్వహణ శాంతివ్యవస్థకు పునాదులై వుండాలి"

కాలిఫోర్నియా, మే 14: "ఈ వలసరాజ్యాలు వున్నంతవరకు ప్రపంచంలో శాంతి, భద్రతలు చేకూరడం అసంభవం. శాంతి భద్రతలు లేనంతకాలం, తరతరాలుగా, శతాబ్దాల తరవడిగా మానవకృషి సాధించి, నిర్మిస్తున్న సర్వస్వాన్నీ ధ్వంసం చేస్తూనే వుంటాము. అమెరికా భారత స్వాతంత్ర్య సమస్య పరిష్కారానికేగాక, వివిధ వలసరాజ్యాలసమస్య పరిష్కారానికికూడా సహాయ పడగలదని ఆశిస్తున్నాను." అని శ్రీమతి విజయలక్ష్మి ఈ రోజు కాలిఫోర్నియా శాసన సభ సమావేశంలో ప్రసంగిస్తు తెలియ జేసింది.

కాలిఫోర్నియా రాజధాని శాక్రమెండో నగరంలోని స్వర్ణ గోపురం గల ప్రభుత్వ భవనంలో ఈ సమావేశం జరిగిందని అమెరికా రాయిటరు ఏజెన్సీ ఏవ్ ఎడిటరు స్టాన్లీ బర్చ్ రేడియో ప్రకటనద్వారా తెలియ జేస్తున్నాడు. ప్రత్యేక ఆహ్వానాన్ని స్వీకరించి శ్రీమతి విజయలక్ష్మి ఈ ఉపన్యాసం ఇవ్వడానికి అంగీకరించింది. ఏ భారత మహిళకుగాని, పురుషుడికిగాని ఇదివరలో ఈ గౌరవం లభ్యం కాలేదు.

# మార్షల్ టిటోకు బ్రిటన్, అమెరికాల హెచ్చరిక?

## 'ట్రీస్టినుంచి యుగోస్లావ్‌సేనలు ఖాళీచేయాలి'

### మీకున్నహక్కు మాకు వున్నదని టిటో ప్రతినిధి జవాబు

లండన్, మే 15: యూరప్ సంఢ యుద్ధం సమాప్తమైన సరిగా వారంరోజులైందో కాలేదో, అప్పుడే బహు క్లిష్టమైన సమస్య ఉత్పన్నమవుతున్నవనీ, ఈయుద్ధానంతర సమస్య తీవ్ర స్వరూపాన్ని ధరిస్తున్నవనీ రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇమాన్ మన్రో తెలియజేస్తున్నాడు.

ఇటాలియన్ రేవు పట్టణమైన ట్రీస్టినుంచి తన సేనలన్నిటినీ ఉపసంహరించ వలసిందని బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు మార్షల్ టిటోకు పంపిన వేడుకోలు వార్తను ఈ ఉదయం "డెయిలీ మెయిల్", "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పత్రికలు విశేష ప్రాధాన్యం ఇచ్చి ప్రకటించినవి.

ఏది ఎల్లాగైనప్పటికీ ఇటలీలో ట్రీస్టీ ప్రాంతాన్ని రక్షించ సంకల్పించుకున్నట్లు మార్షల్ టిటో ప్రకటించాడు. బ్రిటిష్ అమెరికన్ ప్రభుత్వాలు మార్షల్ టిటో చర్యను తీవ్రంగా ఆక్షేపిస్తున్నటు "డెయిలీ ఎక్స్‌ప్రెస్" వ్రాస్తున్నది.

టిటోసేనల ఉపసంహారం విషయంలో అమెరికన్ ప్రభుత్వం గడువు పెట్టకపోయినప్పటికీ, బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాల హెచ్చరికను అంత్య సందేశంగానే భావించవలసి వుంటుందని "డెయిలీ మెయిల్" వ్రాస్తున్నది. శాంతి సమావేశంలో పరిష్కరించకపూర్వం ఎవరంతటవారు ఈవిధంగా ఆక్రమణ జరపకం కూడదని బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు ఖండిస్తున్నవి.

### ధృవపడలేదు

ట్రీస్టీ ప్రాంతంనుంచి మార్షల్ టిటో తన సేనలను ఒక గడువులోపుగా ఖాళీచేయాలని బ్రిటిషు అమెరికన్ ప్రభుత్వాలు హెచ్చరికను పంపినవనే వార్త అధికార వర్గాలలో ధృవపడలేదు. ఇప్పటికే ఈ హెచ్చరికను పంపిచ్చుండకపోతే టిటోకు తమ వైఖరిని ఎరుక పరచడానికి, తమ ఆక్షేపణలను తెలియచేయడానికి బ్రిటిషు, అమెరికన్ ప్రభుత్వాలు సంసిద్ధపడుతున్నవని మాత్రం తెలుస్తున్నది.

# జర్మనీ పరిపాలన

## డోనిట్జ్ ప్రభుత్వ తాహతు

### బి. బి. సి. విలేఖరితో క్రాసిగ్ ఇంటర్వ్యూ

లండన్, మే 14: డోనిట్జ్ ప్రభుత్వం జర్మనీ-డెన్మార్క్ సరిహద్దున వున్న ఫ్లెన్స్‌బర్గ్‌నుంచి వ్యవహరిస్తున్నది. ఈ డోనిట్జ్ ప్రభుత్వ ప్రతిపత్తి ఏమిటి? ఏ ప్రాంతాన్ని ఈ ప్రభుత్వం పాలించుచూ వున్నది? ఎవరికి లోబడి డోనిట్జ్ ప్రభుత్వం పనిచేస్తూ ఉన్నది? ఇట్టి ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వగలవారు ఇంగ్లండ్ అధికారవర్గాల్లో ఒక్కరూ కానరావడంలేదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి ... వ్రాస్తున్నాడు.

ఇంకా "జర్మని అధికారుల" ఆధీనములోనే వుండి పశ్చిమ రాజ్యాలకు అనుకూలముగా రష్యాకు ప్రతికూలముగా వార్తా ప్రచారము చేయుచున్నది. ఫ్లెన్స్‌బర్గ్‌లోని డోనిట్జ్ ప్రభుత్వానికి సంబంధించిన ...

### మంత్రివర్గ స్థాపన

2 వ పేజీ చూడుడు

# ప్రజాకోటి క్షేమం

భారత స్వాతంత్ర్యోద్యమం విషయంలో అంతటి సానుభూతి అవసరమని ...

### యుద్ధముల నివారణ

(2-వ పేజీ చూడుడు)

# ఖాదీ అష్టకం

## కొత్తరకం దొంగవ్యాపారం

### మహాత్మాగాంధి ఖండన

... కొత్తరకం దొంగవ్యాపారం సాగిస్తున్న విషయమును గాంధిజీ ఒక ఖాదీప్రచారకునితో సంభాషణలో ఖండించాడు. కొందరు వ్యాపారస్తులు కలితీఖద్దరును విక్రయించడంకూడా నమ్మకద్రోహమే యనునని మహాత్ముడు చెప్పాడు.

# చైనాకోస్తా ప్రాంతంపై మిత్రసేనల లక్ష్యం

## ఉత్తరదిశగా జపాన్‌సేనల ఉపసంహారం

చుంగ్‌కింగ్, మే 14: ... పోరాటం సుస్థిరంగా సాగుతూవున్నట్లు చైనా సైనికప్రకటన తెలుపుతూవుంది. పశ్చిమ హూనాన్‌రాష్ట్రంలో జపాన్ పశ్చిమగోడపై చైనాసేనలు దెబ్బమీద దెబ్బతీస్తున్నవి. ...

మిత్రవిమానదాడుల ఉగ్రరూపం ముందుముందు ఇంకా ఎక్కువఅవుతుందని ... ఈ దాడులకు జపాన్ తాళలేదని మిత్ర సైనికాధికారులు తలంచుచున్నారు.

చైనాసేనలు కోస్తాపై విజృంభించడం వల్ల జపాన్‌సేనలు ఉత్తరంగా మరలడం ...


### పసిఫిక్ యుద్ధం

### నాయకత్రయ సమావేశం

2 వ పేజీ చూడుడు.

## గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ పంచమి
1945 సం॥ మే 16 బుధవారం
సూ॥ ఉ॥ సా॥ 6-58 పునర్వసు రా॥ 9-9 నక్షత్రం వ 9-3 మొ10-39 వరకు వ. తె5-18 మొ.
శు॥ షష్ఠి మే 17 గురువారం
సూ॥ ఉ॥ సా॥ 6-46 పుష్య రా॥ 9-39 తిధి తె 6-58 వ.




# ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ శు॥ పంచమి
బుధవారము


# ఆయుర్వేదం

మానవుని సుఖజీవితమునకు తోడ్పడునట్టి ప్రాచీనతమ శాస్త్రములలో ఆయుర్వేద మొకటి అనడం నిర్వివాదము. తరతరములుగా అనేకకోట్ల ప్రజలను నీరోగులుగా చేసి, వారి కారోగ్యాన్ని ప్రసాదించే ఆయుర్వేదవైద్యం యొక్క పటిమను గాని, ప్రభావాన్ని గాని కాదనేందుకు వీలులేదు. దేశీయ విజ్ఞానానికీ, దేశీయ కళలకూ ప్రాముఖ్యమివ్వని పర ప్రభుత్వ విధానమూ, పాశ్చాత్య వ్యామోహమూ ఆయుర్వేద విజ్ఞానవ్యాప్తికీ, అభివృద్ధికీ అంతరాయంగా పరిణమించి వుండవచ్చు. అయినా, ఆయుర్వేదం యొక్క నేటి క్షీణదశకు ఆయుర్వేద విధానాన్ని నవలంబించే వైద్యులుకూడ కొంత బాధ్యతను వహించక తప్పదు. ఆయుర్వేదాన్ని పునరుద్ధరించ వలెనన్న పాశ్చాత్యవైద్య పద్ధతులను గాని, ఇతరములైన ఆధునిక చికిత్సా విధానాలను గాని నిందించి ప్రయోజనం లేదు. స్వతస్సిద్ధంగా ఆయుర్వేదంలో వుండే ఉత్తమత్వాన్ని సిద్ధాంత రూపంగా నిరూపించడమే గాక, అనుభవ పూర్వకంగా స్థాపించవలసి వున్నది.

పాశ్చాత్యులు ఓనమాలు దిద్దుకొనే రోజులలోనే, మన ప్రాచీనులు ఉత్తమోత్తమములైన శాస్త్రములను సృష్టించినారని చెప్పుకొంటే లాభములేదు. మన శాస్త్రములలో నైనా పరిపూర్ణజ్ఞానము కలిగిన వారెందరున్నారు ? నాటినుంచి నేటివరకు మన విజ్ఞాన మెంతవరకు అభివృద్ధి చెందింది ? శాస్త్రం చోదితములైన నూతనాంశాలను ఆధునికులెంతవరకు పరిశోధించినారు ? [illegible] మన వైద్య పద్ధతులకును, ఆధునిక చికిత్సా విధానాలకును సామరస్యం మేము [illegible] ? ఈ వ్యవస్థ సర్వాంగీణంగా నడిపించటానికి ఆయుర్వేద వైద్యులు దేశంలో మేము ప్రజాదరణ లేకపోవటానికి గల కారణాలు సుబోధకంగా [illegible]. చెన్న రాష్ట్ర ప్రభుత్వం వారు రమారమి 20 యేండ్లనాడు [illegible] వైద్య పాఠశాలను [illegible] దానిని నిర్వహిస్తూవుండటం నిజమే గాని, దేశీయవైద్యవిధానాలలో వారికి గల అభిమానం ఇటీవలను [illegible] ప్రభుత్వ సంబంధమైన సం[illegible] ఆయుర్వేదంలో నమ్మకమూ, అభిమానమూ వుండి ఆ విధానాన్ని సమర్థించే [illegible] ఆయుర్వేద [illegible] వైద్య [illegible] లేనందువల్లనూ [illegible] ఆధారపడక తప్పి లేదు.

చెన్నాపురిలో జరిగిన 21వ ఆంధ్రరాష్ట్ర ఆయుర్వేద వైద్య సమ్మేళనకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ డి. రంగాచార్యులు గారు అభ్యుదయ దృష్టితో, ఆంధ్రరాష్ట్రంలోని ఆయుర్వేద వైద్యులకు నిర్మాణాత్మకమైన చక్కని సూచనలను కొన్నిటిని చేశారు. ఆంధ్రరాష్ట్రంలో కనీసం 20 వేలకు మించి ఆయుర్వేద చికిత్సకు లున్నారనీ, వారిలో నాల్గవ పాలైనా ఆయుర్వేద సిద్ధాంతం సాకల్యంగా తెలిసినవారై వుండరనీ, అయినప్పటికీ శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారనే కులకంటె అతిలాఘవంగా కష్టసాధ్యములైన వ్యాధులను నయం చేయగల్గిన వున్నారనీ శ్రీ రంగాచార్యులుగారు భావిస్తున్నారు. వంశ పరంపరగా వారి కందజేయబడిన కళకు తోడుగా శాస్త్ర విజ్ఞానంకూడా తోడయినట్లయితే, వారి ప్రతిభ అతిశయించుతుందనటానికి సందేహం లేదు. అట్టి వైద్యులకు శాస్త్రజ్ఞానం అలవడజేసేందుకు అచ్చటచ్చట శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయవలసిందనీ, అదే విధంగా, ప్రసవ విషయాల్లో నిపుణులైన దాదులకు ఒకటి రెండు మాసములు తగిన శిక్షణమిచ్చి, కొంత శాస్త్ర విజ్ఞాన మలవరచవలసిందనీ, ఆయుర్వేద పరిశోధక మండలి నేర్పరచి నూతన విషయములను పరిశోధించి ప్రకటించవలసిందనీ, సంపూర్ణమగు సాధ్యాశ్య వైద్య విధానాలతో ఆయుర్వేద పుస్తకాలను ముద్రించవలెననీ అనేక సూచనలు [illegible]. ఈ సూచనలు అమూల్యమైనవి. దేశమంతటా గురుకులాశ్రమ పద్ధతిని ఆయుర్వేద పాఠశాలలను నెలకొల్ప వలసిందిగా వీరు మరొక సూచన చేసినారు. ఇది అభిలషణీయమే. కాని, ఈ గురుకులములలో సుశిక్షితులను తయారు చేయగల సమర్థులూ, శాస్త్రవేత్తలూ అయిన ఉపాధ్యాయు లెందరో కావలసి వుందురు. ముందుగా శాస్త్రసారంగతులూ, కళానిష్ణాతులైన ఉపాధ్యాయులను కొందరనైనా తయారుచేయడం అవసరము. పాఠ్యగ్రంథములు, బోధనాపద్ధతులను గురించి కూడ ముందే ఒక విధానాన్ని నిర్ణయించుకొనవలసి ముఖ్యము.

పాశ్చాత్యవైద్యం మీదనూ, విదేశీ ఔషధాలమీదనూ ప్రజలకు వ్యామోహం తగ్గ దేశీయ వైద్యాన్ని అభిమానించవలెనంటే దేశీయవైద్యులు పూర్వాచారాలనే అంటిపెట్టుకొనక కాలానుకూలమైన ఆధునికపద్ధతులను కొన్నిటిని అవలంబించడం అవసరము. పాశ్చాత్య ఔషధములు ఏ దేశమునందెక్కడ బుట్టితే అక్కడ, ప్రతి వైద్యునివద్దనూ, ప్రతి ఔషధశాలలోనూ ప్రధాన రాక్షౌషధము లన్నీ లభించేటట్లు వుంచవలెను. బలవర్ధక ఔషధములే గాక, తలనొప్పులు, కంటిరోగములు, జ్వరములు శైత్యములు మొదలైన సాధారణ రోగములకు కూడా సులభమైన ఔషధములు చౌకగా అందరికీ ప్రజలకు అందుబాటులో వుంచవలెను. సూచించబడిన ఔషధముల విషయములో నష్టుగుణములు [illegible], విధానములు తెలియజేసే పత్రికలతో సహా అట్టి ఔషధములను విక్రయించవలెను.

మన దేశంలో నూటికి ఎనభై మంది ప్రజలు గ్రామవాసులు, దారిద్ర్యానికీ, అనారోగ్యానికీ నిలయమైనవారు. వేలూ, లక్షలూ ఏటేటా అంటుజాడ్యాలకు బలి అవుతుంటారు. అటువంటి దేశంలో 40 కోట్ల ప్రజకు వైద్యసహాయం అమరవలెనంటే ఆయుర్వేదం వంటి దేశీయవైద్యవిధానాలు తప్ప ఇతర పద్ధతులంతగా ఉపకరించవు. కాబట్టి, ఆయుర్వేద వైద్యులు తమ బాధ్యతలను గుర్తించి, ముందు రాగల సేవావకాశాలను మనసునందుంచుకొని, ఆయుర్వేద కళను అభివృద్ధికి తేగలరని ఆశిస్తున్నాము.

## విజయలక్ష్మి ప్రసంగం

1 వ పేజీ తరువాయి

విశ్వాసం. అట్టి ప్రపంచవ్యవస్థలో ప్రజలందరూ సమానక్షేమాభిలాషులై పని చేయడానికి అవకాశంవుంటుంది. వివిధ జాతుల స్వాతంత్ర్య సూత్రాన్ని గుర్తించినంతమాత్రాన చాలదు. ఆచరణకు దిగి ఆ సూత్రాన్ని కార్యరూపంలో పెట్టడం ముఖ్యం. నిజపరిస్థితులను అవగాహన చేసుకొని, సహృదయతతో ఈ సమస్యలను పరిష్కరించ బూనుకోవడం ప్రపంచభవిష్యత్తుకు ఎంత ప్రాణప్రదమైన విషయమో ఆలోచించవలసిందని మిమ్మలను కోరుతున్నాము. స్వాతంత్ర్యాన్ని వీరాగ్రేసరాడి సాధించి, రక్షించుకుంటున్నారు. అందువల్ల, ఆ స్వాతంత్ర్యం మీకు ఎంతో ప్రియమైనదన్న మాట నిజం. సాధించి జయించి, అనుభవిస్తున్న మీకు స్వాతంత్ర్యంపై వుండే మమకారంకంటే, ఇప్పటికీ స్వాతంత్ర్యం సిద్ధించని ప్రజలకు దానిపై మరీ ఎక్కువ మమకారం, కాంక్ష వుంటుందని నమ్మండి.

## బ్రిటిష్ ప్రజలయెడ ఆదరణ

బ్రిటిష్ ప్రజలంటే భారతీయులకు అనురక్తమైన ఆదరణ వున్నది. భారతీయులు పోరాటం సాగిస్తున్నది బ్రిటిష్ పరిపాలనపైగాని, బ్రిటిష్ ప్రజలపైన కాదు. వలసరాజ్యాధిపత్యం పోతేనేగాని, ప్రపంచంలో సౌమనస్యం ఏర్పడదు.

న్యాయధర్మాలనూ, శాంతిప్రతిష్ఠలను ప్రేమించే వివిధదేశాల సమైక్యకృషి ఫలితంగా భావిప్రపంచవ్యవస్థను సర్వాంగ సుందరంగా నిర్మించవచ్చునని నా నమ్మకం. ఈ నూతన వ్యవస్థలో అమెరికా ప్రముఖ భూమికను నిర్వహించబోతున్నదని నా ఉద్దేశం. మీరది ప్రముఖ ప్రతిష్ఠలుగల దేశం. ప్రపంచాభ్యున్నతికి స్వార్థపరమైన స్వామ్యభావంపోయి సర్వసౌభాగ్యాను భూతిలో మానవులందరికీ భాగం వుండాలని అవగాహన చేసుకుంటేనే తప్ప, మీరు మీ ప్రతిభను కాపాడుకోలేరు. ఈ సర్వసూత్రం విషయంలో ఎంత పట్టుదలతో పనిచేస్తే మీరు ఇప్పటివలెనేగాక, రానున్న నూతన వ్యవస్థలోకూడా అంత ఖ్యాతిని సాధించినవారవుతారు."

## డెబ్స్ కృషి ప్రశంస

శ్రీమతి విజయలక్ష్మీ పండిట్‌ను ఆహ్వానించి ఆమె తమ శాసనసభలో ప్రసంగించేటట్లు చేయడానికి శాసనసభ్యుడు విల్సన్ డెబ్స్ చాలా కృషిచేశాడు. ఇతడే ఈ సమావేశానికి అధ్యక్షతవహించి, తన ఉపన్యాసంలో ఇలా తెలియజేశాడు:

"మీరు ఈ నాడు దేనికోసం సమరం సాగిస్తున్నారో 150 సంవత్సరాల క్రితం మేమూ దానికోసమే సమరం సాగించాము. ఒక్క భారత స్వాతంత్ర్యమే గాక, ప్రపంచంలోని ప్రజలందరి స్వాతంత్ర్య స్థాపనా జరగాలని నా వాంఛ."

విజయలక్ష్మీ పండిట్‌ను ఆహ్వానించినట్లు తెలియగానే, చాలామంది శాసనసభ్యులు బద్దకం సమావేశం జరుగుతున్న ఈ సమయంలో తమతమ వ్యవహారాలను ప్రపంచంపై ఆమె ఉపన్యాసాన్ని అంగీకరించరాదని వాయిదా వేయించాలని విశ్వప్రయత్నం చేశారు.

కాని, డెబ్స్ ఎంతో ప్రయత్నించేసి అనుకున్న ప్రకారం ఆమె ఉపన్యాసం జరిపించ గలిగాడు. అధ్యక్షత వహించడానికి "స్పీకరు" హారల్డ్ లివాక్ ఇష్టపడక తప్పుకున్నందువల్ల డెబ్స్ అధ్యక్షత వహించాడు.

ఈ అవకాశాన్ని పురస్కరించుకొని శాక్రమెంటో నగరంలోని అనేక మహిళా సంఘాలవారు కూడా విజయలక్ష్మిని తమ సభలకు ఆహ్వానించి ప్రసంగించవలసిందని కోరారు. శాన్ ఫ్రాన్సిస్కో పట్టణవాసులైన భారతీయులు, ప్రజా ప్రతినిధులు కూడా శ్రీమతి విజయలక్ష్మి ప్రసంగించింది.

కాలిఫోర్నియా శాసనసభలో ఆమె ప్రసంగం వినడానికి చాలామంది వచ్చారు. శాసనసభ్యులు మాత్రం సభాస్థలిలో వుండక ప్రక్కన కూర్చుని, ఉపన్యాసం ఆమె ఉపన్యాసాన్ని ఆలకించారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ప్రసంగాన్ని వినడానికి కాలిఫోర్నియా శాసనసభ్యులు జస్టిస్ చిన్నను వాయిదావేశారు.

## డొనిట్జ్ ప్రభుత్వం

1 వ పేజీ తరువాయి

భేదాలున్న విషయాలను ప్రముఖంగా కొక్కి చెపుతూవున్నందువల్ల ఇది ఇంకా జర్మనీ అధీనంలోనున్నట్లు తెలుస్తున్నది.

## క్రాసిగ్ ప్రకటన

డొనిట్జ్ నాజీపార్టీ సభ్యులు కాదనీ, జర్మనీకి శాంతిని తేగల సమర్థుడనీ, తన కపనంతరం నియమించ నిశ్చయించుకొని హిట్లర్ డొనిట్జ్‌ను జర్మనీ నియంతగా ఏర్పాటుచేసినాడనీ క్రాసిగ్ బి. బి. సి. విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలియ జేసినాడు. 'జర్మనీ ప్రభుత్వాధికారులు' ఇంతవరకు మిత్రదేశాల పత్రికా విలేఖరులకు ఎవ్వరికీ ఇంటర్వ్యూ ఇవ్వలేదనీ, క్రాసిగ్ బి. బి. సి. విలేఖరికి ఇచ్చిందే మొదటి ఇంటర్వ్యూ అనీ రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

## ఇంటర్వ్యూ వివరాలు

"జర్మనీని ఆక్రమించు మిత్రరాజ్యాలు యెమ్మలను యెంత కాలము మాపాలనలో వుంచదలచినారో నాకు తెలియదు." అంటూ జర్మనీ విదేశాంగమంత్రి బి. బి. సి. విలేఖరి వార్డ్‌కు ఇలా చెప్పినాడు.

"నేను నాజీపార్టీ సభ్యుడ్నే గాని, అడ్మిరల్ డొనిట్జు, సాయుధదళముల సభ్యులుకనుకవల్ల, నాజీపార్టీలో సభ్యులు గాలేరు. కాని పార్టీ బంగారుపతకాన్ని మాత్రం ధరించివుంటాడు. సాయుధ దళ సభ్యులు ఎవ్వరూ నాజీపార్టీలో సభ్యులుగా ఉంటానికి వీలులేదు; కాని పార్టీ అధీన సంస్థలను "యస్. యస్." సంఘములలో సభ్యులుగా ఉండవచ్చును. హిట్లర్ జర్మనీకొరకు తన సర్వస్వమునూ త్యాగంచేయ నిశ్చయించుకొనినప్పుడూ తన తరువాత నియంతగా జర్మనీకి శాంతిని చేకూర్చగల సామర్థ్యం ఉన్నవారిని, అందుకు అన్ని అర్హతలూ ఉన్నవారిని నియమింప నిశ్చయించుకొని డొనిట్జ్‌ను ఏర్పాటు చేసినారు. సైనికవర్గాల విశ్వాసంగల వ్యక్తి, నాజీపార్టీలో సభ్యులు గాకట్టి ఉన్నతోద్యోగి కావలసి వచ్చినాడు.

## భవిష్యత్తును గురించి భయం

"మా ప్రభుత్వం కేవలం పరిమంత్రణ ప్రజలకు ఆహారమూ, పనీ, నివాసాలూ ఏర్పరచడమే మా ప్రభుత్వం చేయవలసిన ప్రధానమైన పనులు. భవిష్యత్తును తల్చుకుంటే భయంవేస్తుంది. దారుణమైన 'తిండి' కరువు ఏర్పడుతుంది. దానివల్ల అరాచకం ఏర్పడుతుంది. అరాచకం రాజకీయ విప్లవానికి దారితీస్తుంది. ఈ క్రాంతి ఫలితంగా అటు తీవ్రవాద ప్రభుత్వంగాని, ఇటు తీవ్రమితవాద ప్రభుత్వంగాని ఏర్పడవచ్చు. జర్మనీకి రెండూ మంచివిగావు. 'ఉద్యోగం వుంది లైగోలేని' అలా నక్షత్రమండలి కీర్తి చాస్తూ కాలక్షేపం చేయాలని వుంది నా మటుకు నాకు" అని క్రాసిగ్ తన ఇంటర్వ్యూను ముగించినాడు.

అడ్మిరల్ డొనిట్జ్ కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూ జరిగింది. ఈ కార్యాలయం ఫ్లెన్స్‌బర్గ్ పొలిమేరల్లో వుంది.

అడ్మిరల్ డొనిట్జ్ ప్రభుత్వంలోని అయిదుగురు మంత్రుల్లో చాకే, స్పీర్, డార్ఫ్‌ముల్లర్, లు వనకటి హిట్లరుప్రభుత్వంలో ఆక్రమించిన స్థానాలనే ఇప్పుడున్నా నిలబెట్టుకొనినారు. మిగిలిన ఇద్దరూ సెప్పే, క్రాసిగ్, కొత్తవారు. అంటే హిట్లర్ ప్రభుత్వంలో ఉన్నారుగాని అంత ప్రముఖపాత్రలను వహించి వుండలేదు.

## జపాను యుద్ధం

(1-వ పేజీ తరువాయి)

వల్లా త్వరలోనే అమెరికన్ సేనలు చైనా కోస్తాపై దిగవచ్చునని కూడా నిపుణులు భావిస్తున్నారు. ఆసియా భూభాగంపై జపాన్ ఆఖరియుద్ధం ఉత్తర చైనాలో జరుగవచ్చును.

బకినావాలో జపాను సేనలు మహా ఘోరంగా దెబ్బతిన్నాయి. ఇతర రంగాల్లో మా మిత్రసేనల పురోగమనం చాలా సంతృప్తికరంగా సాగుతూవుంది.

## బర్మా రంగం

జపాన్ సేనల స్థితి ఘోరంగా వుంది. [illegible] తిరిగి పోవాలని ఇరవాడీ [illegible] నూన్ఫుకొత్తుకు నా ప్రయత్నిస్తున్న జపాన్ సైనికులు విస్తృతంగా జలి అయిపోతూ వున్నారు. మిక్టీలా-రంగూన్ రైల్‌కి పూర్వంగా 14 వ సేనను ప్రతిఘటిస్తున్న జపాన్ సేనల బలం తగ్గిపోయి నట్లు కన్పిస్తుంది. బాంగ్‌కాక్, మౌల్మీన్ ల మధ్య రైలుమార్గాన్ని మిత్ర విమానాలు ధ్వంసం చేయడంవల్ల వీరు బర్మాలో అయినా జపాన్ సేనలు పోరాడవలసి సంక్షోభం కలుగుతూవుంది.

## గ్రీస్ట్ ఆక్రమణ

1 వ పేజీ తరువాయి

ట్రీస్టీ సమస్య అతి గడ్డుసమస్యగా పరిణమించింది. యుగోస్లావియా బలగాల్లో పలుమార్పుల పరిశీలనలో అమెరికా హెచ్చరిక చేయాలని ఉద్దేశిస్తున్నది.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఆంథోనీ ఈడెన్ ప్రెసిడెంట్ ట్రూమన్‌ను కలుసుకున్నప్పుడు, తరువాత నాయకత్రయ సమావేశం జరగడం ఎంతైనా అవసరమని అమెరికా అధ్యక్షునికి చెప్పవచ్చునని నమ్మకంగా తెలుస్తున్నది. శాన్ ఫ్రాన్సిస్కో సమావేశకాలంలో పెద్ద అగ్రరాజ్యసంబంధాలలో మంచి సుముఖం ఏర్పడినట్లు కనిపించకంలేదు.

పోలెండు సమస్యను ఆలావుంచినప్పటికీ, ఇప్పుడు ముఖ్యంగా ట్రీస్టీ ఆస్ట్రియా సమస్యలను పరిష్కరించవలసిన అగత్యం ఏర్పడింది.

ఆస్ట్రియా తాత్కాలిక ప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నది. ఈ ప్రభుత్వాన్ని బ్రిటన్, అమెరికాలు గుర్తించలేదు. ఆస్ట్రియా స్వాతంత్ర్య ప్రకటన విషయమై అమెరికా విదేశాంగశాఖ ఏవిధమైన వ్యాఖ్యానాన్ని చేయలేదు.

## టిటోతో విఫలచర్చ

మార్షల్ అలెగ్జాండర్ సైన్యశాఖాధికారుడు మార్గన్, బెల్‌గ్రేడ్ నగరంలో మార్షల్ టిటోను కలుసుకొని ట్రీస్టీ సమస్యనుగురించి చర్చించి తిరిగివచ్చారనీ, సత్ఫలితం చేకూరలేదనీ రాయిటర్ మిలిటరీ విలేఖరి వ్రాస్తున్నాడు. ట్రీస్టీ సమస్యనుగురించి బ్రిటిషు, అమెరికను ప్రభుత్వాలతో సమాన ప్రాయాలలో చర్చించడం అవసరమని టిటోకు తెలియజేశారట. మార్షల్ టిటో ఇంతవరకు తన అభిప్రాయాన్ని తెలియజేయలేదు. ట్రీస్టీ ఫీల్డ్ మార్షల్ అలెగ్జాండర్ ఆక్రమించవలసిన ప్రాంతానికి చెందినదని బ్రిటిష్‌వారి అభిప్రాయం. పూర్వం టిటో ఈ అభిప్రాయంతో ఏకీభవించాడు. ప్రస్తుతం గ్రీకు సేనలు ఆక్రమిస్తున్న డోడెకనీస్ దీవులకు, ఫ్రెంచి సేనలు ఆక్రమించిన పశ్చిమ ఇటలీకి కూడా ఇదేసూత్రం వర్తిస్తుంది. బ్రిటిషు, అమెరికను ప్రభుత్వాల వైఖరి తెలుసునే వున్నది. కాని, రష్యావైఖరి వ్యక్తపడటం లేదు.

## యుగోస్లావియాకు హక్కు వున్నదట

ట్రీస్టీ సమస్యనుగురించి యుగోస్లావ్ ప్రభుత్వ ప్రతినిధి ఈ విధంగా తెలియజేస్తున్నట్లు బెల్‌గ్రేడ్ రేడియో ప్రకటిస్తున్నది:

"ట్రీస్టీ, ఇస్ట్రియా, స్లొవేన్ లిట్టోరల్‌పై యుగోస్లావియా దురాక్రమణ సాగించే ఉద్దేశంవున్నట్లు వెలువడిన వార్తలు నిరాధారమైనవి. ఇటలీ యుగోస్లావియాలమధ్య సరిహద్దుల నిర్ణయాన్ని శాంతిసమావేశంలో తేల్చుకోవాలన్నదే యుగోస్లావియా అభిమతం. మిగతా ఆక్రమిత భూభాగాల విషయంలో మిత్రరాజ్యాల వైఖరి ఎలావున్నదో ట్రీస్టీ విషయంలో యుగోస్లావియా వైఖరి అలాగే వున్నది. శాంతిభద్రతలు నెలకొనేటట్లు యుగోస్లావియా మిలిటరీ తగిన ఏర్పాట్లు చేసుకోడానికి అధికారంవున్నది. విదేశపత్రికా విలేఖరులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి. మహత్తర త్యాగాలుచేసి యుగోస్లావ్ సైన్యం ఈ ప్రాంతాలను శత్రు ఆక్రమణనుంచి విడిపించినది. అన్యరాజ్య భూభాగాలను ఆక్రమించిన మిగత మిత్రసేనలు చేస్తున్న పనిచే యుగోస్లావ్ సేనలు జేయడానికి హక్కువున్నదనే మా అభిప్రాయం. పైగా యుగోస్లావియా సేనలు ఆక్రమించిన విదేశీయ భూభాగాలులేవు. యుగోస్లావియా భూభాగాలనే శత్రువులు ఆక్రమించారు. ట్రీస్టీ ప్రజలపై యుగోస్లావ్ మిలిటరీ అధికారులు ఏవేవో అత్యాచారాలు జరిపినట్లు పాత ఫాసిస్టు ధోరణిలో అనేక ఆరోపణలు చేస్తున్నారు. యుగోస్లావియా, ఇటలీ సరిహద్దుల సమస్యను శాంతిసమావేశంలో తేల్చుకోడానికి యుగోస్లావియాకు ఏ విధమైన అభ్యంతరమూ లేదు. మిత్రరాజ్యాలలో విభేదాలు కనిపించడానికి హిట్లర్, ముసోలినీలు ఏపద్ధతులను అవలంబించారో ఈపత్రికలు కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నవి. బ్రిటిషుపత్రికలలో కొన్ని మాపయిన్ని బలపరుస్తున్నందుకు సమకాలపలలో కొన్నిటిపైనా కాదా దుకుందామని ఇటాలియన్ ఫాసిస్టులు ప్రయత్నిస్తున్నారు."

## విండ్సర్ ప్రభువు

(అమెరికన్ ఏజన్సీ ద్వారా ప్రెస్)

న్యూయార్కు, మే 13: విండ్సర్ ప్రభు దంపతులు నేడు స్టానిగ్రాహం ఓడ [illegible] లో యుస్ వెళ్ళినారు. దానాపు [illegible] నాలుగు నెలలు న్యూయార్కులో వుండవలెనుకుంటున్నారని, తన భావి కార్యక్రమము [illegible] విండ్సర్ ప్రభువు చెప్పెను. మార్చి 15న విండ్సర్ ప్రభువు బహామాస్ గవర్నరు పదవికి రాజీనామా యిచ్చినది తెలిసినదే.

## చిమూర్ ఖైదీల ఉరిశిక్షలు

### మహాత్ముని అనుతాపం

మహాబలేశ్వర్, మే 14: చిమూర్ అష్టి ఖైదీల విషయమై దాఖలైన హెబియస్ కార్పస్ దరఖాస్తును నాగపూరు హైకోర్టు త్రోసివేయడంవల్ల కలిగిన పరిస్థితులను గూర్చి మధ్య రాష్ట్రపు మంత్రిగా వుండిన శ్రీ కే. టి. గోళేగారు యీ నాడు మహాత్మాగాంధిగారితో చర్చించారు. ప్రీవికౌన్సిలుకు అప్పీలు చేయడానికి అనుమతి కోరబడి యున్నదని వారు గాంధీజీకి తెలిపారట. మహాత్మాగాంధీగారు శిక్షితుల యెడల అత్యంత అనుతాపమును వెల్లడించి వారి ప్రాణాలను రక్షించుటకు చేయవలసిన యత్నములన్నీ తప్పక చేసి మానవలెనని చెప్పారు. ఈ ఖైదీల విషయమై గాంధీజీతో మాట్లాడుటకు బి. యస్. రైల్వే యూనియను అధ్యక్షుడు శ్రీ వి. ఆర్. కాళప్ప మధ్యరాష్ట్ర ఎసెంబ్లీ డెప్యూటీ స్పీకరు శ్రీమతి అనసూయాబాయి కాళేగారుకూడా యీ నాడు యిక్కడికి వచ్చారు. — అ. ప్రె.

## ప్రాణరక్షణము అవసరము

### గాంధీజీ అభిప్రాయం

(ఆంధ్రపత్రికా విలేఖరి)

మహాబలేశ్వరు, మే 14: అష్టి చిమూరు ఖైదీల విషయములో విజయోత్సాహ జనను నాడు ఏమయినా మార్పులు జరుగునవేమోననే ఆశ ఈ రోజుతో తీరిపోయింది. వారిని ఉరితీయ కూడదనే దేశములో ఆందోళనము జరుగుతూఉంది. ఈ విషయములో మధ్య రాష్ట్రము వారు [illegible] పట్టుదలతో ఉన్నారు. ఈ సందర్భములో గాంధీ మహాత్మునితో సంప్రదించడానికి మాజీ మధ్య మంత్రి గోళే అనే ఆయన నిన్న టెలిఫోనులో ఇక్కడికి వచ్చినాడు. ఆయనవెంట అనసూయాబాయి కాళే రైల్వే లేబరు నాయకుడు వి. ఆర్. కాళప్ప వచ్చినారు. నాగపూర్ హైకోర్టువారు త్రోసివేసిన హెబియస్ కార్పస్ అప్లికేషన్ విషయము ప్రీవీకౌన్సిల్ వారికి అప్పీలు చేసినట్లు గోళే చెప్పినాడు.

"ఆ నిందితులను రక్షించడానికి చేయవలసినదంతా చేయవలెను ఈ ప్రథమ మార్గము" అంటూ సలహానిచ్చినారు. అని గాంధీమహాత్ముడు చెప్పినాడు.

## వేవెల్ రాయబారం

(1-వ పేజీ తరువాయి)

"భారతదేశములో రాజకీయ నాయకులను జయిళ్లలోనుంచి విడుదల చేయడానికీన్ని భారతదేశములో జాతీయ ప్రభుత్వస్థాపన చేయడానికీన్ని ఇక్కడ నాపొలపర్యంతము మేము యిక్కడ ప్రచారము చేస్తాము. కొద్ది మాసాలలో ఏకోమంచి సంధివిస్తుందని నేను ఆశిస్తున్నాను. నాదేశస్థులు ఈ విషయంగా అనుకోవడములేదు. ఫాసిజము ధ్వంసము అయిపోయి విజయము వచ్చినందువల్ల ఇంగ్లాండులో పెద్ద ప్రబోధము కలిగింది. ఈ జాతీయప్రబోధమువల్ల భారత జాతికి మేలు కలుగుతుందని నేను విశ్వసిస్తున్నాను. ప్రభుత్వములో మార్పుకు అధికారులు అంగీకరించక పోవచ్చును. కాని కొత్త పార్లమెంటు ప్రజాభిప్రాయము భారతప్రభుత్వ మార్పుకు అధికారులను ఒత్తిడి చేస్తుంది.

జూన్ మాసములో బర్మింగ్‌హామ్ పట్టణములో కాంగ్రెసు కమిటీవారి కాన్ఫరెన్సు జరుగుతుంది. అప్పటికి స్థితిగతులను బేరీజువేసి చూస్తాము. ఇప్పటినుంచి చాల్లు అయిదు వారాలు రాజకీయ నాయకుల విడుదలకోసము తీవ్రమయిన ప్రచారము చేయవలెనని నిశ్చయించినాము. రానున్న పార్లమెంటు సాధారణ ఎన్నికలలో పోటీచేసే ప్రతి అభ్యర్థికిన్నీ ఈ విషయము తెలియడానికోసము ఒక మేనిఫెస్టోను ప్రకటించదలచినాము."

## జాతీయ ప్రభుత్వకాంక్ష

లండన్, మే 14: నిన్నటి దినము (ఆదివారమునాడు) కార్లలో ఇండియా లీగువారి సమావేశము జరిగింది. ఆ సమావేశములో చేసిన తీర్మానాల ప్రతిని వేవెల్ ప్రభువునకున్నూ అమేరీమంత్రికిన్నీ పంపడానికి నిశ్చయించినారు. ఆ తీర్మానాలలో జాతీయ ప్రభుత్వము నెలకొల్పితేనే తప్ప ప్రపంచ సమస్యలలో ఇండియా సహకారము చేయనీయదనీ, వెంటనే జాతీయ నాయకులను అరెస్టు నుంచి విడుదలచేసి సంప్రదింపులు జరుపవలెననీ కోరారు. ఇది ఆశాజనకంగా ఉంది.

ఇండియా లీగు కార్యదర్శి వి. కె. కృష్ణమీనను ఈ సభలో ప్రసంగించినారు. మాంచెస్టరు పట్టణములో సహకారాలోచనకై ప్రతినిధులకు ఉపన్యసించినాడు. ఆర్గనైజరు నాన్ జార్ల్ — నేషనల్ కాంగ్రెసు ముగింపు సంబంధించిన పత్రంపై సభ అంతకు మునుపు హాజరు అయినారు. మా దేశములో నాయకులైన ఖైదీలను విడుదలచేయవలెనని ఆ సభలో తీర్మానించినారు.

## దయదాక్షిణ్యాలు పనికిరావు

### జర్మన్ అధికారుల యెడ మిత్రసేనానుల వైఖరి

ఐసెన్‌హోవర్ ప్రకటన

లండన్, మే 14: నాజీ అధికారులను స్నేహపాత్రమైన శత్రువులుగా పరిగణించి మిత్రసైనికోద్యోగులు చూస్తు దాంతం గౌరవనీయం అనీ, అలా వాస్తవంగా జరిగి వుంటే ఘోరపాటనీ నాజీలయెడ దయదాక్షిణ్యాలు మాపరాదనీ, కఠినంగానే వారిని చూడాలనీ జనరల్ ఐసెన్‌హోవర్ ఉత్తరువు చేసినట్లు అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలుపుతూ ఉన్నాడు.

యుద్ధఖైదీలలో ప్రథమంగా గోరింగు విచారింపబడుతాడని లక్సెంబర్గ్ రేడియో ప్రకటించింది. ఇతడు తన్ను ఖైదుచేసిన అమెరికను సేనానితో కరచాలనం చేసినాడట.

ఖైదీఅయిన నాజీ అధికారులకు ఎలాంటి స్నేహ సంబంధమైన ఏర్పాట్లూ, సౌకర్యాలూ జరగకుండా తగిన కట్టుదిట్టాలు జరుగుతూవున్నవి.

అనేకమంది చెకోస్లోవేకియా ప్రజలవధకు గోరింగ్ కారకుడని చెకోస్లోవేకియా ప్రభుత్వ ఆరోపణ. ఇంతవరకు నేరాలకు గోరింగ్‌ను విచారించవచ్చును.

క్విస్లింగ్ ఒక పోలీసుస్టేషన్‌వద్ద మిత్ర అధికారులకు స్వాధీనం అయిపోవడానికి రాగా అతన్నీ ఇతర ఖైదీలందరివలెనే చూచినారు.

హంగరీ సర్వసేనాని కారోలీ బెరెఫీ అమెరికన్ సైనికులకు దొరికిపోయినాడు.

## ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

విద్యాప్రవీణ ప్రిలిమినరీ

2 54 55 57 93 94 95 112 176 178 180 182.

ప్రిలిమినరీ అండ్ ఫైనల్

ప్రథమశ్రేణి: 5.

ఫైనల్

రెండోశ్రేణి: 59 61 62 100 183 185

మూడోశ్రేణి: 6 7 63 97 101 102 118 184.

భాషాప్రవీణ ప్రవేశ పరీక్ష

35 37 39 40 52 78 79 80 81 82 85 86 87 107 108 145 146 151 165 168 169 171 229 232 233 234 236.

ప్రిలిమినరీ

10 66 67 115 116 187 188 189 190 191 192 193 195 196.

తెలుగు

8 13 17 197.

హిందీ

68.

సంస్కృతం

9 12 114 117 119 120 127 128 129 186 194 205 206.

ప్రిలిమినరీ అండ్ ఫైనల్

రెండోశ్రేణి: 69 208 210.

మూడోశ్రేణి: 105.

ఫైనల్

ఒకటోశ్రేణి: 71 213 214.

రెండోశ్రేణి: 26 30 130 212

మూడోశ్రేణి: 70 72 131 132 140 217.

సంస్కృతం మాత్రం

20 34 74 133 135 141 143 144 218 220 225 226 227.

తెలుగు

29 136 137.

పి. ఓ. యల్.

మూడోశ్రేణి: 89.

## ఆంధ్ర లా కాలేజి

### జూను 25 తేదీ ప్రారంభం

ఆంధ్రవిశ్వ విద్యాలయం రిజిస్ట్రారు గారు యిట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రవిశ్వ విద్యాలయం లా కాలేజి తాత్కాలికంగా మచిలీపట్నంలో స్థాపించి, ఎఫ్. ఎల్. తరగతి 25-6-45 తేదీన తెరుచుటకు సిండికేటువారు నిశ్చయించిరి. దీనిలో అన్ని విశ్వవిద్యాలయముల పట్టభద్రులు చేర్చుకొనబడుదురు. లా ప్రిలిమినరి పరీక్షకు ఇంటరు పరీక్ష ప్యాసయిన వారందరు హాజరు కావచ్చును. ఆ పరీక్ష గుంటూరు విశ్వవిద్యాలయ కళాశాలయందు జరుగును.

## తిరుపతి కొత్త కమీషనరు

మదరాసు, మే 15: మదరాసులో డిప్యూటీ రిజిస్ట్రారుగానున్న శ్రీ జనరామనాయుడుగారిని తిరుపతి దేవస్థానం కమీషనరుగ నియమించినట్లు మాకు తెలియుచున్నది.

## నిషేధం తొలగింది

రాజమండ్రి, మే 13: మే ఆఖరివారంలో ఇక్కడ ఆంధ్ర ట్రేడ్ యూనియన్ మహాసభ జరుపుటకు మద్రాస్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతిస్తూ ఉత్తర్వు చేశారు.

# చతుర్థ ఆర్య మహాసభ

## పోలీసులకు వాలంటీరులకు జగడము

హైదరాబాదు, మే 2: నాల్గవ ఆర్య మహాసభ సుల్తానుపూరలో ఏప్రిల్ 22, 23, 24 తేదీలలో శ్రీ రాజా నారాయణలాల్ పిత్తి గారి అధ్యక్షతను జరిగినది. ఆ సభలో జరిగిన జగడమును గూర్చి యీ విధముగా తెలిసెను: 1 వ రోజు సాయం కాలము 2 గం. పోలీసు జవాను సిగరెట్టు త్రాగుచూ మహాసభా స్థలములోనికి రాగా వాలంటీరొకడు దానిని త్రాగవద్దనెను. దానితో ఆ జవాను తిట్టుచూ ఆ వాలంటీరును చెప్పుతో కొట్టగా వాలంటీరు తిరుగబడి కొట్టెను. ఇంతలో కళాధిపతి మున్నసునారు వచ్చి శాంతి నెలకొల్పిరి. మహాసభాధికారులు తమ వాలంటీరు తిరుగ కొట్టియుండవలసినది కాదనియు ... పోలీసు అధికారులతో చెప్పిరి. ... వెంటనే జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు మున్నగు అధికారులతో మాట్లాడి, పోలీసును కొట్టిన వాలంటీరుచే క్షమాపణ పత్రమును యిప్పించవలసినదని చెప్పి హైదరాబాదు సంస్థాన ఆర్యప్రతినిధి సభాధ్యక్షులగు శ్రీ పండిత వినాయక రావు విద్యాలంకారు (బారిష్టరు) గారిని, ఉపాధ్యక్షులగు శ్రీ గణపతిశాస్త్రిగారిని, కార్యదర్శి పండిత నరేంద్రజీగారిని పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్లెను. వీరు ముగ్గురు స్టేషన్ లోపలికి వెళ్ల గానే రాదాపు 60, 70 మంది లాఠీ పోలీసులు ...

...

**ప్రభుత్వ ప్రకటన**

...

**వినాయకరావుగారి జవాబు**

...

**హరిజన సంఘాలు**

...

# 21 వ, ఆంధ్ర ఆయుర్వేద వైద్యసమ్మేళనం

## ప్రొఫెసర్: యన్. జి. రంగా ఆహ్వానసంఘ అధ్యక్షోపన్యాసము

తెనాలి, మే 12: తాలూకా హైస్కూలులో నేడు ఉదయం 7 గం॥లకు 21, వ ఆంధ్రా యుర్వేద వైద్యసమ్మేళనము శతావధాని బ్రహ్మశ్రీ ప్రొఫెసర్ డి. రంగాచార్యులు గారి అధ్యక్షతను జయప్రదముగా జరిగినది. వివిధ జిల్లాలనుండి ప్రతినిధులు వచ్చారు. శ్రీ మాధవ పెద్ది బుచ్చి సుందరరామ శాస్త్రిగారు దైవ ప్రార్థన గావించిరి. ప్రథమమున ధన్వంతరీ పూజ గావింపబడినది. తరువాత ధన్వంతరి పతాకమును శ్రీ ఎ. జి. వి. రామానుజస్వామి గారు స్థాపించుచు ... ఆయుర్వేద వైద్యులందరు ప్రచారము సాగించాలన్నారు.

అధ్యక్షునికి ఆహ్వానసంఘ పక్షమున సుస్వాగతమివ్వబడెను. ఆహ్వానసంఘాధ్యక్షులు యస్. జి. రంగా గారు సభకు రాజాలనందున ఆహ్వానసంఘ ఉపాధ్యక్షులు అభినవ సహదేవ శ్రీ డా. యేజళ్ల శ్రీరాములు చౌదరి గారు వారి ఉపన్యాసమును చదివారు.

కందుకూరి సుబ్బారావుగారు ఆయుర్వేద ప్రాశస్త్యమును గురించి కొన్ని పద్యములు చదివారు. ఆంధ్ర వైద్యమండలి ప్రధాన కార్యదర్శి నా॥ పసుపులేటి కృష్ణమూర్తిగారిచే వార్షిక నివేదిక చదువబడినది.

అధ్యక్షులు శ్రీ రంగాచార్యులు గారు తమ అధ్యక్షోపన్యాసము చేశారు. (నిన్నటి పత్రికలో అచ్చుపడినది) ...

...

**మదరాసు రేడియో**

మే 17 గురువారం

(వి: యం. యం. 211 మీ.) ...

**తిరుచినాపల్లి రేడియో**

...

## వార్తావళి

సంటూరు, మే 13: సంటూరుజిల్లా పత్రికా రచయితల సంఘం నిన్న పనిగి హనుమంతరావుగారి అధ్యక్షతను సమావేశమైంది. రాష్ట్ర పత్రికా రచయితల మహాసభకు ఎ. వి. పున్నయ్యశాస్త్రి గారిని ప్రతినిధిగా ఎన్నుకున్నారు. జిల్లా సంఘమును బలపరచ నిశ్చయించారు.

చీరాలలోని శ్రీ శారదానికేతనం వార్షికోత్సవాలు జరిగినవి. శ్రీ తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ జమ్ములమడక మాధవరామశర్మ, శ్రీ మరుపూరి నరసింహారావు, శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మ మొదలయిన ప్రముఖులు పాల్గొన్నారు. (స్వ. వి.)

పండిత గోపదేవ్‌గారి అధ్యక్షతను సంగవరంలో కృష్ణవేదవిద్యాలయం వార్షికోత్సవం జరిగింది. వల్లభూరి వెంకటరత్నంగారు సభను ప్రారంభించారు. పండిత మదనమోహన విద్యాసాగర్‌గారు ఉపన్యసించారు.

శ్రీకాకుళం, మే 14: శ్రీ గెనుమర్తి రామస్వామిగారు డా. లాంగ్ షోరు (అమెరికన్ ఫ్రెండ్స్ సర్వీస్), జిల్లా మెడికల్ ఆఫీసరు మొదలయినవారు ఈ 7 నుంచి ఉత్తర విశాఖ జిల్లాలోని కరువు నివారణ కార్యాలను చూచారు. అమెరికన్ ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీవారు యీ ప్రాంతాల్లో బలహీనులయిన వారికి 3 లక్షల మల్టీ విటమిన్ టాబ్లెట్స్ను సప్లయి చేశారు.

నూజవీడు, మే 11: కొమరవోలు గాంధీ ఆశ్రమంలో గ్రామసేవక స్వయంశిక్షణ శిబిరంలో తరిబీతుపొందివచ్చిన 7 గురు స్వయంసేవకులు తాము పొందిన అనుభవాలను సమావేశంలో ఎరుకపరిచారు.

శ్రీ దశిక సూర్యప్రకాశరావుగారి నాయకత్వాన నూజవీడు కాంగ్రెస్ సమితి సభ్యులు విద్యార్థి యువజన కిసాన్ కాంగ్రెసుల సభ్యులు హరిజనవాడకేగి వీథులను శుభ్రపరచి హరిజనులకు గ్రామ్యపారిశుధ్యాన్ని నాలుపవలెనని మద్యపాన నిషేధాన్ని ప్రబోధించారు.

కవి సన్మానం

హైదరాబాదు రెడ్డిహాస్టలులో శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారి అధ్యక్షతను ఈ 9 న జరిగినసభలో శతావధానులు కొప్పరపు కవులకు సన్మానం జరిగింది. శ్యామప్రోలు సుబ్బారావు గారు కవులకు కంకణాలను తొడిగారు. ప్రముఖులు పలువురు సభకు విచ్చేసినారు. (స్వ. వి.)

కట్టెల కాటకం

సంటూరు, మే 5: పోయినెల వంట చెరకు రేషనును డిపోలవారు యీనెలలో ఇస్తున్నారు. డిపోలకు ఎప్పుడు వెళ్ళినా చెరకు సప్లయికావడంలేదని ప్రజలు అంటున్నారు. ఈనెల సరుకు ఎప్పుడు ఇస్తారో తెలియదు.

తిరుపతి, మే 11: వారంరోజులుగా యిక్కడ కట్టెలు దొరకడంలేదు. కట్టెల కొట్లలో మాత్రం పేళ్లుగా చీల్చని మానులు ఉన్నవి. చీల్చేకూలీలు లేనందున కట్టెలు యివ్వలేక పోతున్నామని అంటున్నారు. బొగ్గులూ దొరకడంలేదు.

బట్టల కాటకం

హిందూపురం, మే 6: ఇక్కడ చొక్కాగుడ్డలుగాని, పంచలుగాని జోత్రిగా దొరకడంలేదు. జిల్లాలో ఇక్కడికి వచ్చేటంతి మిల్లుగుడ్డల కోటా మరేవూరికీ రాదని అధికారులవల్ల తెలుస్తున్నది. బట్టలుదొరక్క ప్రజలు గందరగోళం పడుతున్నారు. ప్రజలు ఈ విషయమై పైఅధికార్లకు మహజరుపంపి, వ్యాయబారం జెళ్లనున్నారని తెలుస్తున్నది.

హిందూపురం, మే 11: ఇక్కడ మిల్లు గుడ్డలు, పంచలుగాని, చొక్కాగుడ్డలుగాని జోత్రిగా దొరకడం లేదు. మొన్న అనంతపురంజిల్లా టెక్స్‌టైల్ ఆఫీసరు వచ్చి బట్టల దుకాణాలను తనిఖీచేశారు. ఇక్కడికి వచ్చిన మిల్లుగుడ్డల కోటాను బయటికితీయించి, అమ్మవలసిందిగా 4, 5 బేళ్ళ సరుకును పంపకం చేశారు. మిల్లుగుడ్డల బేళ్లు వర్తకులకు రాగానే వారు ఆ వివరాలను టెక్స్‌టైల్ ఆఫీసుకు పంపాలనీ, సక్రమపంపకానికి తాము ఆర్డరు ఇచ్చేదాకా అమ్మరాదనీ ఉత్తరువుచేశారు.

విశాఖపట్నంజిల్లా విభజన

శ్రీకాకుళం, మే 7: ఉత్తర విశాఖజిల్లా ప్రజాసంఘ కార్యనిర్వాహకవర్గము రావుసాహెబ్ కోట అప్పారావునాయుడు గారి అధ్యక్షతను ఇక్కడ నిన్న సమావేశమైంది. ఇప్పుడున్న విశాఖపట్నంజిల్లా మిక్కిలి విశాలంగా ఉన్నందున రెండుగా విభజించాలనీ, విశాఖపట్నంజిల్లా, శ్రీకాకుళంజిల్లా అని పేర్లు పెట్టాలనీ, కోరారు. ఆలా సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వంచే గెజెటులో నోటిఫికేషన్ చేయించగలందులకు తగిన మెమొరాండాన్ని తయారుచేయటానికి రావుసాహెబు కె. అప్పారావునాయుడుగారూ మొదలయినవారిని కమిటీగా నిర్ణయించారు.

## ఏషియా జర్మనులు

### గవర్నరుగారి విజయోత్సవ హెచ్చరిక

మదరాసు, మే 15: మదరాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్‌గారు నిన్న సాయంకాలం ఐలండుగ్రౌండ్సులో యేర్పాటు చేయబడిన బహిరంగసభకు రాజలాంఛనములతో ఊరేగుతూవచ్చి, ఉపన్యసించిరి. సుమారు లక్షజనం హాజరయిరి. ఉన్నతోద్యోగులంతా వచ్చిరి. మధ్యాహ్నంనుండి ఆటలు పోటీలు జరిగెను. గవర్నరు సతి బహుమతులు పంచెను. క్రికెటుటీంగు బాగా చేసినందుకు అల్లగ్రు శేషదాసుగారికి పతకమొసంగబడెను.

గవర్నరు ఉపన్యాసమునందు, యుద్ధక్రమం తెలిపి, 1940 లో ఇంగ్లాండుచాల చిక్కుస్థితియందుండి, తిరిగి కోలుకొని విజయంపొందుట అంతయు దైవకృపాఫలమే ననియు, ధర్మము మిత్రమండలిపట్ల నుండబట్టి విజయం చేకూరెననియు చెప్పిరి. ఆఫ్రికా, ఇటలీలందు భారతీయ 4 వ 5 వ డివిజనులు గెల్చినగెల్పు ఏదేశమయినా గర్వింపదగినదిగా నుండెనిరి.

"నేటి విజయం ఒకదేశం యింకోదేశంపై సంపాదించినదికాదు. ధర్మం అధర్మాన్ని ఓడించుట, బానిసత్వాన్ని ఓడించి స్వేచ్ఛను బడయుట వంటిది. జర్మనీని హీనంగా చూడరాదనే వారితో నే నేకీభవించను. దాన్ని అణచేయవలసిందే. నురోక్రమణవల్ల లాభంలేదని జర్మనీకి మంచి పాఠం నేర్పాలి.

"యుద్ధం ముగియలేదు. ఇంకను జపాను మిగిలియున్నది. ఏషియాలో జర్మనులుగానున్న జపానుదుష్టుల పొగరణచాలి. ఆ విషయం జ్ఞప్తియుంచుకొని పనిచేయాలి." అని గవర్నరుగారు హెచ్చరించిరి.

మదరాసులో నిన్నటిదినం అనేకచోట్ల పేదలకు అన్నదానాలు జరిగెను. అడయారులో సి. ఎస్. అరండేలుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. వారు బెర్నార్డుషా విజయోత్సవం జరుపనందుకు, "బుద్ధిలేనివారికి తెలియద"ని విమర్శించిరి.

సెంట్రలుస్టేషనంతా నిన్నరాత్రి అనేకకాంతిమంతమగు దీపాలతో శోభాయమానంగా నుండెను. ఎగ్మూరుస్టేషనుగూడ అలంకరించబడెను. పైర్వేమిలిటరీ ఉద్యోగులు కవాతుచేసిరి. పెక్కు బజారులు నిన్న మూయబడినవి.

## మదరాసు ధరలు

మదరాసు, మే 15:

వేరుసెనగ: (531 పా॥ బా॥ 1—కి ఎప్పు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినుపప్పు డిటో లభించును 57-8-0 60-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 5]0 పౌను గలది) 1-కి చెక్కరకం 140-0-0 ఎక్సుపెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు 140-0-0 145-0-0 కొబ్బరినూనె 38 పౌనుగల డబ్బా 1-కి 17-14-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-( 150-0-0; రెండోరకం కొరడాదేరి 95-0-0 105-0-0: ఆముదము (మిల్ డెలివరి) ఎప్పు పెల్లర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0. చక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (చిల్లరధర) 49-14-0 తెల్లబంగారు తులం 74 6-0. సీమవెండి యలము 100-కి (రెడి) 129 0-0 తులం వెండి 1-కి 1 5-0

లోహపు మార్కెట్టు: ఇనుము కమ్మిచిందల 1" రు. 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 3" నుండి 6" పౌను 0-4-0లు 0-5-0 ఇనుము కొయ్యమర చీలలు షిరింగు 1 కి 0-14-0 1-0-0 తేలిపంపులు నెం. 2 స్టాకులేదు ఇంగ్లీషుతేలిపంపులు ఇండియనురకము25-0-0: గొట్టమూతుల పంపులు 1¼"1½" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ½" 2-0-0 కుళాయిల ఇత్తడిమూతలు ¾" 2-8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు రు ¼" 22-8-0 ⅜" నుండి 20-0-0 ½" రు. 17-8-0 గాల్వనైజుషీట్లు 26 బి. డబ్లు. జి. 24-8-0 24 బి. డబ్లు. జి. 23-8-0 22 బి. డబ్లు. జి. 23-8-0 మలాము తీగెలు 16 వరకు బి. డబ్లు. జి. పౌను 1-కి 0-7-6 లు 0-8-0 లు. యం. యస్. అర్ధగడియములు మరలు ⅜" 1-0-0. ⅛" పైగ 0-8-0 1-12-0: ఇత్తడి. గుండ్రటి కడ్డీలు ¼" నుండి ⅛" 2-8-0 యస్. బి. ¼" పైగా 2-8-0.

### లండన్ వెండి మార్కెట్టు

లండన్, మే 14:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

| | నిన్నటి ధర | నేటి ధర |
|---|---|---|
| హాజరు | 25½ | 25½ |
| వాయిదా | 25½ | 25½ |

### బంగారు

మన్నితమైన బంగారుకడ్డీలు టన్ను 1-కి హాజరు పా. 8-8-0 పా 8-8-0.

### న్యూయార్కు దూదిమార్కెట్టు

న్యూయార్కు, మే 14

న్యూయార్కు దూది: మే 22.98 / 22.99 జూలై 22.72 / 22.72 అక్టోబరు 22.20 / 22.20 డిసెంబరు 22.10 / 22.10 జనవరి 22.07 / 22.07 మార్చి 21.98 / 21.98 మే 21.98 / 21.98 జూలై 21-70/21-70.

| | | |
|---|---|---|
| అక్టోబరు | — | — |
| మిడ్లింగ్ హాజరు | | 23 19 |
| జూలై (గరిష్ఠధర) | | 22.82 |
| (కనిష్ఠధర) | | 22 65 |

### జూలై వాయిదా ధరలు

| | |
|---|---|
| ఆరంభించిన వెల | 22.81 |
| నేటి ముగింపు వెల | 22.72 |



### నోటీసు

బాబయ్య ఉర్సు
ఇందుమూలముగ తెలియజేయునది

పెనుగొండ, 20—5—45 నుండి 27—5—45 వరకు బాబయ్యపేట చుట్టు 1 మైలు వి స్తీర్ణం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారి కంట్రోలుక్రింద జరుగును. ఇచ్చట ఏలాటి ఆటలుపాట్లును లేవు. యాత్రీకులకు తగిన (శానిటరీ) ఆరోగ్య సౌకర్యములు చేయబడును. నీటివసతులు కల్పజేయబడును. కాఫీహోటళ్లు, అంగళ్లు పెట్ట దలచువారు ముందుగా లైసెన్సులు పంచాయతీ ఆఫీసునుండి పొందవలెను.

| | |
|---|---|
| పెనుకొండ పంచాయతీ ఆఫీసు, అనంతపురంజిల్లా 9—5—45. | పి. వి. శర్మ, బి.ఏ., ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్: |













Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.